జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 28-12-2024 | ఎడిటర్: చౌదరి ప్రమోద్ కుమార్ | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 204 పేజీలు: 4 వెల : రూ.7

* ఈ నెల 25న రోడ్డు ప్రమాదంలో గాయపడిన జోగారావు
* చికిత్స నిమిత్తం మెడికవర్‌కు తరలింపు
* బ్రెయిన్ డెడ్ కావడంతో అవయవదానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులు
* తాను మరణించి... మరో నలుగురులో జీవించాడు
* గ్రీన్ చానల్ ద్వారా అవయవాలు విశాఖ, హైదరాబాద్, చెన్నై తరలింపు
* ఎటువంటి ఆటంకం లేకుండా బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
* నివాళులర్పించిన మెడికవర్ యాజమాన్యం, సిబ్బంది
* అశ్రునివాళులతో శ్రద్ధాంజలి ఘటించిన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు
* జోగారావు.. అమర్ రహే అంటూ నినాదాలు



# పుట్టెడు శోకంలోనూ.. తల్లిదండ్రుల దాతృత్వం



**మందస/శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 27 (వార్త):** తాను మరణిస్తూ మరో నలుగురికి పునర్జన్మనిచ్చాడు.. జోగారావు. పుట్టెడు శోకంతో ఆ తల్లిదండ్రులు తమ బిడ్డ అవయవాలను దానం చేస్తూ ఎందరికో ఆదర్శమయ్యారు. తమ కుమారుడిని ఆ నలుగురులో చూసుకుంటామని వారు కన్నీటిపర్యంతమయ్యారు. జోగారావు అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. వివరాల్లోకి వెళితే... మందస మండలం సెగిడివీధికి చెందిన కొంకి జోగారావు (28) ఈ నెల 25న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. బ్రెయిన్ లో రక్తస్రావం జరగడంతో శ్రీకాకుళంలో మెడికవర్ హాస్పిటల్‌కి తరలించారు. అతన్ని రక్షించడానికి రెండు రోజుల పాటు వైద్యులు తీవ్రంగా శ్రమించారు. దురదృష్టవశాత్తు శుక్రవారం బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు ఆ తర్వాత అవయవదానంపై మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం వారి తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, యల్లప్ప, కుటుంబ సభ్యులు, బంధువులకు అవగాహన కల్పించారు. వారి అంగీకారంతో కిడ్నీలు (మూత్రపిండాలు), లీవర్, గుండె తొలగించారు. జీవన్‌ధాన్ ఆధ్వర్యంలో అవసరం ఉన్నచోటికి, లీవర్, కిడ్నీలు తరలించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. జోగారావు గుండెను చెన్నై ఎంజీఎంకు, ఒక కిడ్నీని వైజాగ్ మెడికవర్‌కు, మరో కిడ్నీని విశాఖపట్నం కిమ్స్ కు, ఊపిరితిత్తులు హైదరాబాద్ కిమ్స్ కు తరలించారు. గుండె, కాలేయాన్ని తొలుత విశాఖపట్నం ఎయిర్ పోర్ట్‌కు, కిడ్నీలను జాతీయ రహదారి ద్వారా రోడ్డు మార్గన విశాఖపట్నం మెడికవర్, కిమ్స్ ఆసుపత్రులకు గ్రీన్‌చానల్ ద్వారా తరలించారు.

## కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మృతుడు జోగారావు తండ్రి మల్లేశ్వరరావు మృతదేహంపై పడి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఒక్కగానొక్క కుమారుడు తమ కంటి ముందు విగత జీవిగా పడి ఉండటాన్ని వారు జీర్ణించుకోలేక గుండెలు బాదుకుంటూ రోదిస్తున్నారు. మృతునికి ఇద్దరు అక్కలు ఉన్నారు. తమేమి పాపం చేసామని భగవంతుడు ఇంత శిక్ష వేశాడని రోదిస్తున్నారు. తండ్రి వ్యవసాయ కూలీ కాగా, తల్లి గృహిణి.



## కన్నీటి నివాళి

జోగారావు మృతదేహానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మెడికవర్ ఎండీ డాక్టర్ దానేటి శ్రీధర్, ఇతర ప్రముఖులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మెడికవర్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు జోగారావు మృతదేహంపై పూలు జల్లు, కన్నీటి నివాళులర్పించి జోగారావు అమర్‌రహే.. అమర్ రహే జోగారావు అంటూ నినాదాలు చేస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు.

## పోలీసులకు సెల్యూట్..

జోగారావు అవయవాలను అంబులెన్సు ద్వారా గ్రీన్ ఛానల్‌లో ద్వారా విశాఖపట్నం రోడ్డు మార్గాన మెడికవర్ ఆసుపత్రి నుంచి అంబులెన్స్‌లో తరలించారు. అవయవాలను తరలిస్తున్న వాహనాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి విజయనగరం, విశాఖ పట్నం పోలీసు అధికారులతో మాట్లాడి గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు సకాలంలో తరలించేలా చర్యలు చేపట్టారు. శ్రీకాకుళం టూ టౌన్ సీఐ పి.ఈశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు రెండు ఎస్కార్ట్‌లతో అంబులెన్స్ బయలుదేరి విశాఖ ఎయిర్‌పోర్టుకు తరలించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అక్షయ ఆధ్వర్యంలో అన్నదానం



**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 27 (వార్త):** లేనివారికి ఆహారాన్ని అందించటమే అక్షయ సేవా సమితి ముఖ్య ఉద్దేశమని అక్షయ సేవా సమితి అధ్యక్షుడు బి.మధు అన్నారు. నగరంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద శుక్రవారం అన్నదానం చేశారు. ఈ మేరకు దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు, వారి సహాయకులకు తమ సంస్థ ద్వారా ప్రతి శుక్రవారం భోజనం పంపిణీ చేస్తున్నట్లు అ మధు తెలిపారు. కార్యక్రమంలో అక్షయ సేవా సమితి సభ్యులు కిరణ్ కుమార్, మణికుమార్, సురేష్ కుమార్, హిమ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో యువత రాణించాలి

*** సాఫ్ట్‌బాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే కూన రవి * ఎమ్మెల్యే రవికుమార్‌ను సత్కరించిన జిల్లా పీఈటీలు**



**శ్రీకాకుళం, డిసెంబర్27 (వార్త):** యువత క్రీడల్లోనూ రాణించాలని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం విజయవాడలో శాప్ చైర్మన్ ఎ.రావినాయుడు ఆధ్వర్యంలో నిర్వ హించిన సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పీఈటీలు ఎన్నుకున్నారు. ఆ తర్వాత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహిస్తామన్నారు. ప్రభుత్వం దృష్టికి సాఫ్ట్‌బాల్





క్రీడాకారులు, కోచ్‌ల సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరించేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ సీఈవో సి.వెంకటేషులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎంవీ రమణ, ట్రెజరర్ నర్సింరెడ్డి, ఏపీపీఈటీ సంఘం గౌరవ అధ్యక్షుడు కరిముల్లా చౌదరి, కార్యదర్శి సి.నాగేంద్రతో శ్రీకాకుళం జిల్లాకు చెందిన పీఈటీలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా జిల్లా స్థాయి క్యాడెట్ ఫెన్సింగ్ పోటీలు

*** జిల్లా నలుమూలల నుంచి హాజరైన క్రీడాకారులు * పోటీలను ప్రారంభించిన శ్రీకాకుళం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ * రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన పలువురు క్రీడాకారులు * విజేతలుగా తిరిగిరండి: జిల్లా అధ్యక్షుడు బలబద్ధుని రాజా**







**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్27 (వార్త):** జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలోని టౌన్ హాల్ వేదికగా జిల్లా స్థాయి ఫెన్సింగ్ క్యాడెట్ పోటీలు శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆద్వర్యంలో బాల,బాలికలకి వేర్వేరుగా నిర్వహించిన ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి ఫెన్సింగ్ క్యాడెట్ పోటీలను అసోసియేషన్ అధ్యక్షులు బలభద్రుని రాజా, సీనియర్ జర్నలిస్ట్ ఎం.సుధీర్ వర్మ, నగర కళింగ కోమటి సంఘం కార్యదర్శి వైశ్యరాజు మోహన్, ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు సంపతిరావు నాయుడు ప్రారంభించారు. క్యాడెట్ అండర్ -17 బాలురు, బాలికలకి వేర్వేరుగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో క్రీడాకారులు అంతా ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ పోటీలకి న్యాయ నిర్ణేతగా ఎన్.ఐ.ఎస్ కోచ్ జోగిపాటి వంశీ వ్యవహరించారు. ఈ పోటీల నిర్వహణలో పి.డిలు డి.భవానీ, పి.యశోద, అనిత శ్రీలతో పాటు పిఇటి జి.రాహుల్, మజ్జి గౌతమ్, అవినాష్, హేమంత్ తదితరులు సహకారం అందించారు. జిల్లా స్థాయి క్యాడెట్ ఫెన్సింగ్ పోటీలలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులు ఈ నెల 28,29 తేదిలలో కాకినాడలోని లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా జరుగబోయే ఇంటర్ డిస్ట్రిక్ట్ క్యాడెట్ ఫెన్సింగ్ చాంపియన్ షిప్ 2024-25 పోటీలకి ఎంపిక చేశారు.

### బాలుర విభాగంలో ...

ఫోయిల్ ఈవెంట్ కి సంబందించి పిల్లా సునీల్ ,శిమ్మ యస్వంత్ ,కెంబూరు దుర్గా ప్రసాద్ ,బొక్కెల హర్షలు జిల్లా నుంచి ఎంపికకాగా ఇప్పీ ఈవెంట్ లో లావేటి డార్విన్ ,టెంక చరణ్ కుమార్ ,గేదెల దుర్గా ప్రసాద్, పీస హర్షల్ సాయి చరణ్, సాబర్ ఈవెంట్‌లో వజ్జపార్థీ రాజేష్, పీస హర్షిత్ రామ్ చరణ్ , కోండ్రు హేమ సుందర్ లు ఎంపికైనట్లుగా కోచ్ జోగిపాటి వంశీ తెలిపారు.

### బాలికల విభాగంలో...

ఫోయిల్ ఈవెంట్‌లో బోనెల నందిని, శిమ్మ నవ్య, ఇప్పీ ఈవెంట్‌లో టి.రోషితా, దనాల జోష్నీ, గొల్లంగి దుర్గా భవానీ, ఒమ్మిదారపు రాజేశ్వరి ఎంపికయ్యారు.

### ఆల్ ది బెస్ట్: జిల్లా అధ్యక్షుడు రాజా

రాష్ట్ర స్థాయి పోటీలకి ఎంపికైన జిల్లా క్రీడాకారులు అక్కడ నిర్వహించే ఈవెంట్లలో సత్తా చాటి విజేతలుగా తిరిగిరావాలని శ్రీకాకుళం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బలభద్రుని రాజా ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి పోటీలకి ఎంపికైన క్రీడాకారులకి ఆయన ఆల్ ది బెస్ట్ చెప్పారు.



### మన్మోహన్ సింగ్‌కి

## స్టార్ వాకర్స్ నివాళి

**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్27 (వార్త):** ఆర్థికశాస్త్రంలో ఓ ఆచార్యునిగా అందరి మన్ననలు పొందిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు వాకర్స్ క్లబ్ ప్రతినిధులు నివాళులు అర్పించారు. స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరా ప్రసాద్, శాసపు జోగినాయుడు, కొంక్యాన మురళీ మోహన్, వావిలపల్లి జగన్నాథనాయుడు శుక్రవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మన్మోహన్ సింగ్ సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, వివాదరహితుడు, మిత భాషి, మౌన ముని మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ ఉత్తమ ఆర్థిక శాఖ మంత్రిగా ప్రశంసలందుకున్న ప్రగతి శీలి అని తెలిపారు. సమాచార హక్కు చట్టానికి కార్యరూపంగావించిన దార్శనికుడు గా కొనియాడారు. మూడుపదులు పైబడి సుదీర్ఘ రాజ్యసభ సభ్యునిగా.. ప్రధానిగా సుదీర్ఘ కాలం ఆయన జీవితం సాగిందని, ప్రపంచంలో భారత్ అగ్రగామి దేశంగా ఎదగడానికి ఆనాడు ప్రధాన మంత్రి హోదాలో అమలు చేసిన సంస్కరణలే కారణమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు జి. లక్ష్మీ.. గుడ్ల జగ్గారావు.. బత్తుల దేవీ ప్రసాద్.. గొర్లె. వాసుదేవరావు ఎస్. సంజీవ రావు గోలీ ఉమా మహేశ్వర రావు సంతోష్.. వై. మోహన్. ఎం.మల్లిబాబు తంగుది నారాయణ రావు గుడ్ల గోపాల రావు వాసంతి పట్నాన రామారావు మెట్ట దనుంజీయ బట్లు తదితరులు పాల్గొన్నారు.

### ఐసిడిఎస్ ప్రభుత్వ న్యాయ సలహాదారుగా

## అల్లు రమేష్

**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 27 (వార్త):** ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీమ్ (ఐసిడిఎస్) శ్రీకాకుళం శాఖలో ప్రభుత్వ న్యాయ సలహాదారుగా నియమితులైన న్యాయవాది అల్లు రమేష్‌ని బైరి జంక్షన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన అభినందన సభలో న్యాయవాది పైడి విశ్వేశ్వర్ రావు, తదితరులు ఘనంగా సత్కరించారు. అనంతరం పైడి విశ్వేశ్వర్ రావు మాట్లాడుతూ స్నేహశీలి, నిరంతర శ్రామికుడు, మంచికి మారుపేరు ఐన అల్లు రమేష్ న్యాయ సలహాదారునిగా ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. అల్లు రమేష్ మాట్లాడుతూ నేను ఈ స్థాయికి రావటానికి చాలా కష్టపడ్డానని, ఆంగ్లబాషపై పట్టు తక్కువని, వాటన్నిటినీ అధిగమించి ఈ రోజు ఒక స్థాయికి రావటం ఆనందంగా ఉందన్నారు. అలాగే నా వెంటే ఉంటూ, నన్ను వెన్నుతట్టి ప్రోత్సాహిస్తున్న సహా న్యాయవాది పైడి.విశ్వేశ్వర రావుతో పాటు సహచర న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు కోన కసవయ్య, బన్న సతీష్ కుమార్, కోటూరు శైలజ, ఆర్.టి.ఐ కార్యకర్త పి.సురేష్ కుమార్, ఇతర న్యాయవాదులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల్లో పీఎంపీ సేవలు అభినందనీయం

*** జనసేన నాయకులు, ప్రముఖ గైనిక్ వైద్యనిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ * ఘనంగా కమ్యూనిటీ పారామెడికల్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 62వ వసంత వార్షికోత్సవం**



**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 27 (వార్త):** గ్రామీణ ప్రాంతాల్లో పిఎంపీలు అందిస్తున్న సేవలు అభినందినీయమని జనసేన నాయకులు, ప్రముఖ గైనిక్ వైద్యనిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు కమ్యూనిటీ పారామెడిక్స్, హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) 62వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు స్థానిక తోట పాలెం రోడ్డులోని తన్మయి కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షుడు వండాన శిమ్మన్న, కార్యదర్శి నక్క లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ మాట్లాడుతూ పిఎంపీలు పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్స అందించుటలో ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు. అలాగే గ్రామీణ వైద్యుల శిక్షణ మధ్యలోనే నిలిచిపోవడం బాధాకరమని చెప్పారు. ముందుగా పిఎంపి వ్యవస్థాపకులైన ఆర్ కే భరద్వాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు వండాన శిమ్మన్న, కార్యదర్శి నక్క లక్ష్మీనారాయణ, ట్రెజరర్ కె జనార్దన్ రావు, ఉపాధ్యక్షులు ఏ ఆదినారాయణ, జాయింట్ సెక్రెటరీ చిన్నాల రాములు తోపాటు 62 సంవత్సరాలు దాటిన పిఎంపిలకు సన్మానం చేశారు. అనంతరం జరిగిన నూతన వైద్య విధానాలపై అవగాహన సదస్సులో మెడి కవర్ హాస్పిటల్, శ్రీకాకుళం వారితో ఈ వైద్య విద్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బుడుమూరు అన్నాజీతో పాటు అధిక సంఖ్యలో పీఎంపీలు, ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయండి



**సంతబొమ్మాళి, డిసెంబర్ 27(వార్త):** హిందూ దేవాలయాల పరిరక్షణ ప్రధాన అజెండాగా విజయ వాడలో జనవరి 5న నిర్వహిస్తున్న హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయాలని ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ జి.మాధవ్ కోరారు. విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంయు క్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయన్నారు. దీనికి సంతబొమ్మాళి నుంచి ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రెడ్డి సూరిబాబు మాస్టర్‌ని కలసి శంఖారావం కరపత్రం అందించారు. కార్యక్రమంలో మండల ప్రచారక్ చలపాక రమణ పాల్గొన్నారు.

## జయంతిపురం చర్చి వార్షికోత్సవం



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 27(వార్త):** జయంతిపురములోని ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి 130వ వార్షికోత్సవాన్ని రెవరెండ్ లుకానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సోంపేట నుంచి బిషప్, రెవరెండ్ డా.అబ్రహం, కొత్తపల్లి బిషఫ్ రెవరెండ్, డా.ఎజ్రా, ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి ఇచ్ఛాపురం అధ్యక్షుడు ప్రత్తి విజయకుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కెనడా నుంచి మిషనరీ ప్రతినిధులు మొదటగా జయంతి పురం వచ్చి సేవా కార్యక్రమాలు ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీపీ ఫెడరేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ ప్రత్తి అన్వేష్, పాస్టర్ బిమో బెహరా, ఏలియా, పీసా దాసు, ప్రకాశరావు తదిత రులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి




**పలాస, డిసెంబర్ 27(వార్త):** గ్రామాల్లో జరిగే రెవెన్యూ సదస్సు లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 10వ వార్డు శివాలయం వద్ద శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లా డారు. భూ సమస్యలు, అడంగల్, 1బీ వంటి రైతుల సమస్యలు పరిష్కరించేందుకు సదస్సును వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు భూ సమస్యలపై వినతులు అందించారు. కార్యక్రమంలో సర్వేయర్ గిరి, వీఆర్వోలు ఖగేశ్వర నాయుడు, సింహాచలం, అప్పలస్వామి, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పాత హైవేపై గుంతలు పూడ్చాలి



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 27(వార్త):** ఇచ్ఛాపురం పాత జాతీయ రహదారిపై గుంతలు పూడ్చాలని 23వ వార్డు తెలుగుదేశం నాయ కులు శాసన శేఖర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాలం అశోక్ కు వినతిపత్రం అందజే శారు. లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ ఆలయం నుంచి స్వేచ్ఛవతి అమ్మవారి ఆలయం వరకు గుంతలు పూడ్చాలని కోరారు. బెళు పడా కాలనీ స్కూల్ వద్ద, అమ్మవారి ఆలయం ఆర్చి వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విన్నవించారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 27(వార్త):** గంజాయి, మాదక ద్రవ్యా లకు దూరంగా ఉండాలని టౌన్ ఎస్ఐ ఇ.చిన్నంనాయుడు అన్నా రు. స్థానిక రత్తకన్న వినాయక విద్యానికేతన్ స్కూల్‌లో విద్యార్థుల కు శుక్రవారం ఆయన అవగాహన సమావేశం నిర్వహించారు. బాలికలపై జరుగుతున్న దాడులకు డ్రగ్స్ బాధితులు కూడా కారణం అన్నారు. సెల్‌ఫోన్ వినియోగంపై జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ జ్యోత్స్న, కరస్పాండెంట్ కోకిల, జి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఇదేం..బాదుడు బాబు..!

- విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిన కూటమి ప్రభుత్వం
- ఆరు నెలల్లో రూ.15వేలకోట్ల భారం
- మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు
- పలాసలో నిరసన.. భారీ బైక్ ర్యాలీ



ధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

**పలాస, డిసెంబర్ 27(వార్త):** విద్యుత్ చార్జీలను కూటమి ప్రభుత్వం భారీగా పెంచి సామాన్యుల నడ్డి విరిచిందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. పలాసలోని ప్రగతి భవన్ నుంచి విద్యుత్ కార్యాలయం వరకు శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో వైసీపీ నేతలు, కార్య కర్తలు భారీ బైక్ ర్యాలీ చేశారు. నిరసన తెలిపారు. అనం తరం విద్యుత్ ఏఈకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సీదిరి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమని, తగ్గిస్తామని హామీ ఇచ్చి.. ఇప్పుడు సామాన్యుడి నడ్డి విరిచారని ఆరోపించారు. ఆరు నెలల వ్యవధిలో రూ.15 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మో పారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం ఉన్నా, వేలాది రూపాయల బిల్లులు వస్తున్నాయని వాపోయారు. ఇదేం బాదుడు బాబు అని ఎద్దేవా చేశారు. పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు బోర కృష్ణారావు, బోర చంద్రకళ, సనపల సింహాచ లం, పైల వెంకటరమణ, ఉంగ సాయికృష్ణ, మందస ఎం పీపీ డొక్కర దానయ్య, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, చింతాడ మాధవరావు, దువ్వాడ మధుకేశ్వరరావు, పోతనపల్లి హరి కృష్ణ, శిస్టు గోపి, బమ్మిడి సంతోష్, కొర్ల సంతోష్, తమ్మినేని శాంతారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమా నులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ వారివి బూటకపు ధర్నాలు

- పలాస ఎమ్మెల్యే శిరీష



**పలాస, డిసెంబర్ 27(వార్త):** విద్యుత్ చార్జీలు పెంచకుండానే వైసీపీ నాయకులు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచకుండా, మిగులు విద్యుత్‌తో దేశంలో అగ్రగామిగా నిలిచామన్నారు. కానీ గత ఐదేళ్లలో ఇష్టారీతిన విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై వేల కోట్ల రూపాయల భారం వేసి, విద్యుత్ పంపిణీ సంస్థలకు 80 వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టిన ఘనత జగన్‌ది అన్నారు. ఎక్కడా లేనివిధంగా ట్రూఅప్ చార్జీల పేరుతో, అనాలోచిత నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని ఈ దుస్థితిలోకి నెట్టివేశారని ఆరోపించారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి ఎక్కువ ధరకు బహి రంగ మార్కెట్‌లో విద్యుత్‌ను కొనుగోలు చేశారన్నారు. గత పాలకులు చేసిన తప్పులు సరిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని నిర్ణ యాలు తీసుకుంటే.. కడుపు మంటతో, ఉనికి చాటుకునేందుకు వైసీపీ వారు ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. వీరి ఆందోళనలను పట్టిం చుకునే స్థితిలో ప్రజలు లేరని పేర్కొన్నారు.

## వైసీపీ ఆందోళన సిగ్గుచేటు



**మందస, డిసెంబర్ 27(వార్త):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ శ్రీకాకు ళం అధికార ప్రతినిధి దాసరి తాతా రావుయాదవ్ అన్నారు. హరిపురంలో శుక్రవారం ఆయన విలేకరులతో మా ట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలో ఉండగా విద్యుత్ వ్యవస్థను సర్వ నాశ నం చేశారన్నారు. ట్రూఅప్ చార్జీల పేరుతో తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ఇప్పుడు రోడ్డెక్కడం చూస్తుంటే నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్న చందంగా వైసీపీ నాయకుల పరిస్థితి ఉందన్నారు.

## తప్పులతడకగా ఎస్సీ ఉప కులాల జాబితా

**-ఇంటింటికీ కుల గణన చేయాలి**

**-దళిత బహుజన జేపీసీ నేతల డిమాండ్**

**వంగర, డిసెంబర్ 27(వార్త):** గ్రామ, వార్డు సచివాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న ఎస్సీ ఉపకులాల జనాభా వివరాల జాబితాలు తప్పులతడకగా ఉన్నాయని, వెంటనే ఇంటింటి కులగణన చేయాలని దళిత బహుజన జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు వంగర, శ్రీహరిపురం, నీలయ్యవలస, లక్షింపేట, మద్దివలసతో పాటు పలు గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించిన క్యాస్ట్ ఆడిట్‌ను పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం, ఇంటిపేరు, ఆయా గ్రామాల్లోని ఎస్సీల పేర్లు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నా రు. తప్పులు ఈ జాబితాల్లో స్పష్టంగా కనిపించాయన్నారు. ఎస్సీ వర్గీక రణ నేపథ్యంలో మాలలంతా అప్రమత్తమై ప్రతీ గ్రామ సచివాల యాల్లో ప్రదర్శించిన క్యాస్ట్ ఆడిట్‌లోని తప్పులను తహసీల్దార్ల దృష్టికి తీసుకెళ్లాలని వారు సూచించారు. అనంతరం వంగర ఆర్ఐ రామా



రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దళిత బహుజన జేపీసీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు మజ్జి గణపతి, దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.గణపతిరావు, నాయకులు చిత్రి గంగులు, రామరావు, సింహాచలం, రాంబాబు, రాజు, అప్పలస్వామి, సుధీర్ పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**పలాస, డిసెంబర్ 27(వార్త):** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వ ర్యంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ వారికి ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా నైపుణ్యా భివృద్ధి శిక్షణ ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలిపా రు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. శిక్షణ అనం తరం సర్టిఫికెట్ జారీ చేసి, ఉద్యోగావ కాశాలు కల్పిస్తామన్నారు. పట్టణంలో ప్లంబింగ్, పెయింటింగ్, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్లు, ఏసీ, గీజర్, టీవీ, రిఫ్రి జిరేటర్, వాషింగ్ మిషన్ రిపేర్, బ్యూ టీషియన్ (పురుషులు, స్త్రీలు) కోర్సుల్లో శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 31లోపు మెప్మా కార్యాల యంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసుబుక్, పాన్ కార్డు జిరాక్స్ ను తీసుకెళ్లి తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెడితే సహించం



**పలాస, డిసెంబర్ 27(వార్త):** కార్గో ఎయిర్‌పోర్టు పేరుతో ప్రజల ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వం.. కార్పొరేట్లకు కట్టబెడితే సహించేది లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు, సీపీఐ కార్యదర్శి చాపర వేణు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గౌరకల బాలకృష్ణ, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామర సన్యాసిరావు, కొమర వాసు, పీవై ఎల్ జిల్లా నాయకులు సార జగన్ హెచ్చరించారు. శనివారం స్థానిక కళ్యాణ మండపంలో కార్గో ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు వ్యతిరేకంగా జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు ప్రసంగించారు. బలవం తపు భూసేకరణ ఎందుకు చేస్తున్నారో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పాలని డిమాండ్ చేశారు. మూలపేట పోర్టు కోసం సేకరించిన 2270 ఎకరాల భూమిలో 300 ఎకరాలు ఎయిర్‌పోర్ట్‌కు కేటాయిస్తే సరిపోతుందని వారు సూచించారు. జనవరి 6న పలాస ఆర్టీవో కార్యాలయం వద్ద ధర్నా జరపాలని నిర్ణయించారు. కార్యక్ర మంలో రైతు నాయకులు తులసయ్య, గున్నయ్య, బాలాజీరావు, పరశు రాం, మోహన్, లోకనాథం, కృష్ణారావు, యోగేష్ పాల్గొన్నారు.

## అమరవీరుల స్మారక మందిరానికి విరాళం

**పలాస, డిసెంబర్ 27(వార్త):** బొడ్డపాడులోని అమర వీరుల స్మారక మందిరానికి విప్లవ కుమార్ 40 కుర్చీలు, బుడ్డ మౌళి పది కుర్చీలను విరాళంగా అందజేశారు. తంగు డు కుమారుడు రామకృష్ణ పది కుర్చీలు, మేస్త్రి శ్రీను రెండు ఫ్యాన్లు, మద్దిల రామారావు ఐదు కుర్చీలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమర వీరుల స్మారక భవనానికి కావాల్సిన సామగ్రికి మిత్రులు, ప్రజలు ప్రజా స్వామికవాదులు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో సూర్యనారాయణ, బొడ్డు అప్పారావు, తామాడ త్రిలోచనా, పోతనపల్లి కుసుమ, పత్తిరి దానేష్, మద్దిల రామారావు, కైలాస్, రాపాక మా ధవరావు, సాలిన వీర స్వామి, దాసరి శ్రీరాములు, బత్తిన కృష్ణమూర్తి, పోతనపల్లి లక్ష్మణరావు, గీతమ్మ, వివిధ ప్రజా సంఘాల మిత్రులు గ్రామ ప్రజలు, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఆర్జీయూకేటీ-2 క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ సేవ



**ఎచ్చెర్ల, డిసెంబర్ 27(వార్త):** ఆర్జీయూకేటీ క్యాంపస్-2 క్రీడా వేదిక ప్రాంగణాన్ని శుక్రవారం ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆర్జీయూకేటీ డైరెక్టర్ బాలాజీ, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహన్‌కృష్ణ చౌదరి, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, క్యాంపస్-2 ఇన్‌చార్జి సాగర్, డాక్టర్ బెందాళం శ్రీధర్, ఫిజికల్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ దిలీప్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా, డెంగ్యూ నియంత్రణకు చర్యలు

### - డీఎంహెచ్‌వో డా.బి.మీనాక్షి



ఫాగింగ్ యంత్రాలను ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో మీనాక్షి

**శ్రీకాకుళం, డిసెంబర్ 27(వార్త):** జిల్లాలో మలేరియా, డెంగ్యూ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని డీఎంహెచ్‌వో డా.బి.మీనాక్షి అన్నారు. శుక్రవారం ఆమె జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయ ఆవరణలో ఫాగింగ్ యంత్రాలను ప్రారంభించారు.

ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఈ యంత్రాలను డాక్టర్ రెడ్డీస్ ఫౌం డేషన్ వారు సమకూర్చారన్నారు. వీటిని పీహెచ్‌సీల్లో విని యోగిస్తామని తెలిపారు. ఈ యంత్రాలు పనిచేయడానికి టెక్నికల్ సపోర్ట్‌ను జిల్లా సబ్ యూనిట్ అధికారులు అంది స్తారన్నారు. ఈ యంత్రాలతో దోమల వ్యాప్తిని నిరోధిస్తామ న్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి పీవీ సత్య నారాయణ, అదనపు వైద్య,ఆరోగ్య శాఖాధికారి టి.శ్రీకాంత్, డెమో వెంకటేశ్వర్లు, జిల్లా వీబీడీ కన్సల్టెంట్ ఎల్.శ్రీకాంత్ అసిస్టెంట్ మలేరియా అధికారి ఎస్.శ్రీనివాసరావు, రెడ్డీస్ ఫౌండేషన్ సీనియర్ డైరెక్టర్ కేవీఎస్ఎన్ రాజు, జిల్లా మలే రియా సబ్ యూనిట్ అధికారులు, శ్రీకాకుళం, కొత్తూరు, పొందూరు, జిల్లా మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**శ్రీకాకుళం, డిసెంబర్ 27(వార్త):** ఏపీపీటీడీ(ఆర్టీసీ)ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండరును ఆర్టీసీ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు ఆర్.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, క్రాంతి, ఈయూ రాష్ట్ర కార్యదర్శి పి.నానాజీ, జిల్లా ఈయూ అధ్యక్షుడు త్రినాథ్, శ్రీకాకుళం-1 డిపో సెక్రటరీ, ఏపీజేఏసీ జిల్లా కార్యదర్శి రమణ, ఈయూ శ్రీకాకుళం-2 డిపో సెక్రటరీ బాబూరావు, రిటైర్డు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఎస్.శర్మ, అప్పారావు, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.ముత్యాలరావు, జిల్లా అధ్యక్షుడు డి.కిరణ్‌కుమార్, జిల్లా ట్రెజరీ ఆర్.నవీన్‌కుమార్, గౌరి, శ్రీను, ప్రసాద్, అనిల్, ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## 'శ్రీనాసా'లో ఉచిత కంప్యూటర్ శిక్షణ



**మందస, డిసెంబర్ 27(వార్త):** హరిపురంలో గల శ్రీనాసా కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌లో ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్టు డైరెక్టర్ మడ్డు భీమారావు తెలిపారు. సోంపేట, మందస, పలాస మండలాల విద్యార్థులకు ఈ శిక్షణ ఇస్తామన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఏడు బ్రిడ్జ ఆధ్వర్యంలో ఈ శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ఇంటర్ పాసై, 18 నుంచి 26 ఏళ్ల వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. జనవరిలో ప్రారంభమయ్యే ఈ శిక్షణ నెల రోజుల పాటు ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు %https://forms.gle/ShwFtYtVabixKmtJ%6 లింక్‌పై తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

## 11మందిపై బైండోవర్

**మందస, డిసెంబర్ 27(వార్త):** మందస మండలంలోని 11మంది సారా వ్యాపారులపై శుక్రవారం బైండోవర్ కేసులు నమోదు చేశామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సోంపేట సీఐ కె.బేబీ తెలిపారు. వీరిని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశామన్నారు.పొత్తంగి, కొర్లాం గ్రామాల పరిధిలో చెరో పది లీటర్ల సారాతో ఇద్దరిని అరెస్టు చేశారు. వీరిని రిమాండ్‌కు తరలించామని తెలిపారు.



సారాను స్వాధీనం చేసుకుంటున్న ఎక్సైజ్ పోలీసులు

# మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించాలి

- ప్రతి చిన్నారిని కాపాడుకుందాం
- వీధి బాలల భిక్షాటన నిరోధిద్దాం
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న సన్యాసినాయుడు

**శ్రీకాకుళం, డిసెంబర్ 27(వార్త):** పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు.

శుక్రవారం ఆయన తన కార్యాలయంలో వీధి బాలల భిక్షాటన, మానవ అక్రమ రవాణా, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణపై అవగాహన కల్పించారు. పలు చట్టాలను వివరించారు. మానవ అక్రమ రవాణాతో ఎంతోమంది అమాయకుల జీవితాలు బలి అవుతున్నాయని తెలిపారు. వీధి బాలలు భిక్షాటన చేయడం ఎంతో బాధాకరమన్నారు. వీరిని సంరక్షణ కేంద్రాలకు తరలించాలని సూచించారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసు కోవాల్సిన బాధ్యత యాజమాన్యందేనని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క ఆఫీసులో అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీపీవో కేవీ రమణ, జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారిణి శాంతిప్రియ, విద్యా ఫౌండేషన్ సీఈవో సీహెచ్ ప్రసాదరావు, డీసీపీయూ మెట్ట మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## సత్యసాయి మందిరానికి రూ.లక్ష వితరణ



**హిరమండలం, డిసెంబర్ 27(వార్త):** హిరమండలం దేవరశెట్టి వీధిలోని సత్యసాయి మందిర నిర్మాణ నిమిత్తం లక్ష రూపాయలను విరాళంగా మందిర కన్వీనర్ ఊణ్న వెంకటరమణకు ఎన్ఆర్ఐ అంధవరపు కోటేశ్వరరావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిమందిర నిర్మాణంలో తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. కార్యక్రమంలో హిరమండలం జోనల్ కన్వీనర్ బెహరా సురేష్ (చంటి మాస్టారు), సింహాద్రి కాళీప్రసాద్, అంధవరపు సంతోష్‌కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు

- నైరా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ భారతలక్ష్మి
- నరసన్నపేట ఒకేషనల్ విద్యార్థులకు క్షేత్రస్థాయిలో శిక్షణ




**ఆమదాలవలస, డిసెంబర్27(వార్త):** వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయని, కోర్సులతో సంబంధం లేకుండా ఏ విద్యార్థులైనా ఇందులో రాణించే అవకాశం ఉందని నైరా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ భారతలక్ష్మి తెలిపారు. నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ విద్యార్థులు ఆన్‌ది జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా శుక్రవారం ఆ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వ్యవసాయ రంగంలోనూ విప్లవాత్మకమైన మార్పులు సాధించే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చిన్నంనాయుడు ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకం, ఉద్యాన పంటలపై అగ్రి విద్యార్థులు భవాని, భారతి, వరుణ్‌రాజ్ అవగాహన కల్పించారు. సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు దుగ్గివలస రాంప్రసాద్, కొర్రాయి రవి తదితరులు పాల్గొన్నారు.

## హేమరాజు దాతృత్వం



**మందస, డిసెంబర్ 27(వార్త):** మందస మండలంలోని అంబుగాం గ్రామానికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్, ఆర్ఎంపీ మజ్జి హేమరాజు తన దాతృత్వం చాటుకున్నారు. చలికాలం దృష్ట్యా హరిపురంలోని పేదలు, యాచకులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. హేమరాజు ఉదారతను పలువురు అభినందించారు. ఆయన వెంట రౌతు చిరంజీవరావు, వెంకటరావు, గొలుసు మురళి, కిట్టు ఉన్నారు.

# సీఏలో ఉత్తీర్ణత సాధించిన చంద్రశేఖర్‌కు సన్మానం



చంద్రశేఖర్‌ని సన్మానిస్తున్న వివేక్ మాస్టర్‌మైండ్స్ స్కూల్ యాజమాన్యం,సిబ్బంది

**వంగర, డిసెంబర్ 27(వార్త):** సీఏ ఫైనలియర్‌లో ఉత్తీర్ణత సాధించిన పూర్వ విద్యార్థి పొట్టా చంద్రశేఖర్‌ను శుక్రవారం వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ హైస్కూల్ యాజమాన్యం, సిబ్బంది అభినందించి .. సన్మానించారు. ఈనెల 26న ఈ ఫలితాలు వెలువ డ్డాయి. చంద్రశేఖర్ 4వ తరగతి నుంచి పదో తరగతి వరకు వివేక్ మాస్టర్ మైండ్స్ హైస్కూల్‌లో చదివాడు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంగర మండల టాపర్‌గా నిలిచి, సీఎం చంద్రబాబు నుంచి ప్రతిభా అవార్డు అందుకున్నారు. చంద్రశేఖర్ ప్రతిభపై తల్లిదం డ్రులు చక్రపాణి, లావణ్య, గ్రామస్తులు, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.

## సోనీ వర్క్‌షాప్ విజయవంతం

**పాతపట్నం, డిసెంబర్ 27(వార్త):** పాతపట్నంలోని కేఎస్ఎం ప్లాజాలో శుక్రవారం గౌరీ కెమెరా వరల్డ్ (వైజాగ్ )ఆధ్వర్యంలో సోనీ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు షమీర్, అష్రాఫ్ మాట్లాడుతూ కెమెరా, ఫొటోగ్రఫీలో మెలకువలను వివరించారు. కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు తూలుగు భుజంగరావు, శ్రీకాకుళంకు చెందిన ఎం.శంకర్(జూమ్‌శంకర్), ఫొటోగ్రాఫర్ సంఘ సభ్యులు, ఫొటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## లొద్దపుట్టిలో అష్టాదశ దీక్ష పూజ



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 27(వార్త):** లొద్దపుట్టిలో పరపటి పరశురాంరెడ్డి అయ్యప్ప దీక్ష 18 ఏళ్లు నిండిన సందర్భంగా శుక్రవారం అష్టాదశ నారీకేళ వృక్ష పూజ నిర్వహించారు. అంబలం పూజ, భజన కార్యక్రమం జరిపారు. కార్యక్రమాలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, కౌన్సిలర్ ఆశి లీలారాణి, దుర్యోధన, తులసయ్య, కామేశ్వరరావు, హరీష్, పద్మనాభం, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను చట్ట పరిధిలోనే పరిష్కరించాలి

**-పోలీసు అధికారులకు**
**ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి సూచన**
**-కాశీబుగ్గలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ**
**-19 వినతులు అందించిన బాధితులు**



**పలాస, డిసెంబర్ 27(వార్త):** చట్ట పరిధిలోనే సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి 19 వినతులు స్వీకరించారు. ఈ ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ప్రజల సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని సూచించారు. ఆయన వెంట పోలీసు అధికారులు ఉన్నారు.

## రైస్ మిల్లర్లు, కార్మికులు మధ్య కుదిరిన వేతన ఒప్పందం



**పలాస, డిసెంబర్ 27(వార్త):** పలాసలోని రైస్ మిల్లర్ల యాజమాన్యాలు, కార్మికులు మధ్య వేతన ఒప్పందం ఎట్టకేలకు కుదిరింది. యాజమానులు, కార్మికులు మధ్య ప్రతీ రెండేళ్లకు వేతన ఒప్పందం సవరణ జరుగుతుంది. ఈ మేరకు యాజమానులు, కార్మికులు పలుమార్లు చర్చలు జరిపినప్పటికీ ఏకాభిప్రాయానికి రాలేక వాయిదాలు పడ్డాయి. చివరకు ఈ చర్చల్లో అధికారులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. శుక్రవారం తహసీల్దార్ కళ్యాణ చక్రవర్తి తన కార్యాలయంలో ఇరువర్గాలతో చర్చలు జరిపారు. రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకోవాలనే ఉద్దేశంతో చివరకు గతంలో కంటే 15 శాతం అదనంగా వేతనం పెంపునకు యాజమానులు, కార్మికులు అంగీకరించారు. దీంతో చర్చలు సఫలీకృతం అయ్యాయి. కార్యక్రమంలో రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు డోకి రామారావు,కేవీ గోపాల్, సీదిరి కిషోర్, జామి నాగేశ్వరరావు, పెంట శ్రీను, లేబర్ యూనియన్ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి, బొంపల్లి సింహాచలం, కార్మికులు పాల్గొన్నారు.

# గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయాం

## మాజీ ప్రధాని మన్మోహన్ మృతికి నేతలు, అభిమానుల సంతాపం

**-విలక్షణ నేత మన్మోహన్ సింగ్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 27(వార్త):** దేశ ఆర్థిక ప్రగతికి బాటలు వేసిన గొప్ప దార్శనికుడు, విలక్షణ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం బాధాకరం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంతాపం తెలిపారు. దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ చరిత్రలో సుస్థిర రీతిలో నిలిచిపోతారన్నారు. పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ మృతి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన సమయాన చేసిన ఆర్థిక సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా దేశానికి పదేళ్ల పాటు చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



**రాజాం, డిసెంబర్ 27(వార్త):** భారత మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ గారి మృతి దేశానికి తీరని లోటు అని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఆయన మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. భారత రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన మన్మోహన్‌సింగ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.దేశ ఆర్థిక సంస్కరణల్లో కీలక భూమిక పోషించి, భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు బాటలు వేసిన దార్శనికుడు అన్నారు. సరళీకరణ , ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విషయంలో ఆయన హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కిందని కొనియాడారు. ఆయన హయాంలోనే అత్యధిక జీడీపీ శాతం వృద్ధిరేటు నమోదైందన్నారు. వెనుకబడిన వర్గాలకు 27 శాతం సీట్ల కేటాయించిన ఘనత ఆయనదే అన్నారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ఆయన విస్తృతంగా కృషి చేశారని, శ్లాఘించారు. ఆర్థికవేత్తగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను మరువలేనివన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 27(వార్త):** దేశం గొప్ప ఆర్థిక శాస్త్రవేత్తను కోల్పోయిందని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ పూడి కిరణ్ కుమార్ అన్నారు. ఇచ్ఛాపురంలోని ప్రజాప్రస్థాన విజయవాటిక వద్ద శుక్రవారం ఆయన మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, అవిశ్రాంత యోధుడు, మహోన్నత నాయకుడు మరణం దేశానికి తీరని లోటు అన్నారు. దేశ ప్రధానిగా, కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు అమూల్యం అని కొనియాడారు. ఆయన రూపొందించిన సమాచార హక్కు చట్టం దేశ పౌరుల హక్కులను కాపాడితే, ఉపాధి హామీ పథకం నిరుపేదల జీవితాలకు మార్గదర్శి అయ్యిందన్నారు.

కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 27(వార్త):** ఆర్థికవేత్తగా, పరిపాలన దక్షునిగా దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశ ప్రజలపై చెరగని ముద్ర వేశారని జ్ఞానభారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సీఈవో కార్యదర్శి జోహార్ ఖాన్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇందుభూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, అదనపు పరిపాలన అధికారిణి సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.






**పలాస, డిసెంబర్ 27(వార్త):** ఆర్థిక సంస్కరణల రూపకర్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి శుక్రవారం ఆమె పలాసలోని టీడీపీ కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రిగా ఆయన అనేక ఆర్థిక సంస్కరణలకు పునాది వేశారన్నారు. ఆయన ఆర్థిక సరళీకరణ విధానాలు, హక్కులతో కూడిన సంక్షేమ విధానం కోట్లాది భారతీయుల జీవితాలను మార్చివేశాయన్నారు. ఆర్థిక రంగంలో వారికి ఉన్న లోతైన అవగాహన, వినమ్రతతో కూడుకున్న నడవడి, దేశాభివృద్ధిపై ఆయనకున్న నిబద్ధత దేశం ఎప్పటికీ మరువదన్నారు. వారి మరణం తీరని లోటు అని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో దేశం నాయకులు వజ్జ బాబూరావు, గాలి కృష్ణారావు, సప్ప నవీన్, కుతుమ లక్ష్మణ్, మల్ల శ్రీనివాసరావు, డొక్కరు సత్యం, గౌస్, పెద్ద సంఖ్యలో దేశం అభిమానులు పాల్గొన్నారు.

**వంగర, డిసెంబర్ 27(వార్త):** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై రాజాం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మజ్జి గణపతి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మన్మోహన్ మృతికి ఆయన తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ నిలిచారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ సింగ్ హయాంలోనే ప్రారంభించారని, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, సమాచార హక్కు చట్టం వంటి కీలక సంస్కరణలకు ఆయన పునాది వేశారన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546